News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :279 | ఖమ్మం | శనివారం, నవంబర్ 22, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు పనులను పరిశీలించిన సీఎం

- అక్కడి కూలీలను పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి
- పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్న సీఎం
- డిసెంబర్ 9న విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు పనులను పరిశీలించారు. ఇక్కడ పనులు చేస్తున్న కూలీలను పలకరించారు. పనులు జరుగుతున్న తీరు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే డిసెంబర్ 9వ తేదీన సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు.

### సీఎంను కలిసిన సౌత్ కరోలినా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ సభ్యుడు

తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సౌత్ కరోలినా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ సభ్యుడు జేఏ ఏరియల్ మూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం ఆయనకు శాలువా కప్పి సత్కరించారు.



# సన్నాల సంబురం

## రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ

- క్వింటాకు రూ. 500 చొప్పున వేస్తున్న సర్కారు
- ఇప్పటికే పలువురి అకౌంట్లలోకి నగదు
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు
- జగిత్యాల జిల్లా కర్షకులకు మెస్సేజ్ లు

వివరాలు 2లో..

రూ. 29,600 బోనస్ వచ్చింది
బాదావత్ నరేశ్, హాతియా తండా, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా
నామూడెకరాల్లో పండిన వడ్లను పాలేరు ఐకేపీ సెంటర్ లో మూడు రోజుల కిందట కాంటా వేశారు. 59 క్వింటాళ్ల 20 కేజీలు అయ్యాయి. వాటికి సంబంధించిన డబ్బులు లక్షా 37 వేల 344 రూపాయలు వచ్చాయి. కనీస మద్దతు ధర 2,320 చొప్పున కొనుగోలు చేశారు. ఈ డబ్బులను నా ఖాతాలో ప్రభుత్వం వేసింది. వడ్లకు సంబంధించిన బోనస్ కూడా నిన్న సాయంత్ర మా ఖాతాల్లో వేసింది. నాకు 29,600 బోనస్ సొమ్ము వచ్చాయి..




## రాహుల్ గాంధీ, ఖర్గేకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు



- 'మహా' ఎన్నికలకు ముందు డబ్బులు పంచినట్లు బీజేపీ నేతలపై ఆరోపణ
- వీడియోను షేర్ చేసిన కాంగ్రెస్ పార్టీ
- అసత్య ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత నోటీసులు
- 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టుల మృతి!



- భెజ్జీ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున ఎన్‌కౌంటర్
- ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోకి నక్సలైట్లు ప్రవేశిస్తున్నారనే సమాచారంతో డీఆర్‌జీ ఆపరేషన్
- ఎన్‌కౌంటర్ జరిగినట్లు ఎస్పీ కిరణ్ చవాన్ ధ్రువీకరణ

వివరాలు 2లో..


## రేవంత్.. అదానిని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలె..అగ్రిమెంట్లన్నీ రద్దు చేయాలి

- అవినీతిపై మాట్లాడుతున్నానే జగన్ ఆస్తి పంపకాలు చేస్తలేరు
- అమెరికా కోర్టు చెప్పే వరకు ఈడీ, సీబీఐ, ఐటీ ఏం చేస్తున్నాయ్
- జగన్.. అదానికి ఏపీని అప్పనంగా కట్టబెట్టారు
- నా బిడ్డలపై ప్రమాణం చేస్తున్నా.. ప్రభాస్ ఎవరో నాకు తెలియదు
- ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

వివరాలు 2లో..



## 'జమిలి' వచ్చినా ఏపీలో 2029లోనే ఎన్నికలు



- విజన్-2047 లక్ష్య సాధనకు నెల, త్రైమాసిక ప్రణాళికలు
- అదానీ-జగన్ అమెరికా కేసుపై సమాచారం తీసుకున్నాక ముందుకు
- విలేకరులతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 2లో..

'దేశంలో జమిలి వచ్చినా రాష్ట్రంలో మాత్రం షెడ్యూలు ప్రకారం 2029లోనే సాధారణ ఎన్నికలు ఉంటాయి.. ముందస్తు ఎన్నికలేవీ ఉండవు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో తన కార్యాలయం వద్ద విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'విజన్ డాక్యుమెంట్-2047 అమలుపై నిరంతర పర్యవేక్షణ, సమీక్ష ఉంటుంది. ఆ లక్ష్యాలను సాధించేందుకు నెలవారీ, త్రైమాసిక ప్రణాళికలు రూపొందించుకుని వాటిని పూర్తిచేసేలా కార్యాచరణను అమలు చేస్తాం. 'విజన్' లక్ష్యసాధన కోసం ఆర్థిక వనరుల సమీకరణకు కూడా వినూత్నపంథాను అమలు చేయబోతున్నాం' అని ఆయన తెలిపారు. సెకితో సౌరవిద్యుత్ ఒప్పందాల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు అదానీ రూ. 1,750 కోట్లు లంచం ఇచ్చారంటూ అమెరికాలో కేసు నమోదవడం, ఆ ఒప్పందం వల్ల రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం పడనుండటంతో ఆ ఒప్పందాలను పునఃసమీక్షిస్తారా అని విలేకరులు ప్రశ్నించగా 'ఈ వ్యవహారంపై సమగ్ర సమాచారాన్ని

## అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే పరిస్థితి లేదు

### జగన్ ను ఉద్దేశించి గోరంట్ల బుచ్చయ్య చౌదరి

- రూ. 1,750 కోట్ల లంచం తీసుకోవడం జగన్ కు ఒక లెక్క కాదన్న గోరంట్ల
- గంగవరం పోర్టును అదానీకి అక్రమంగా కట్టబెట్టారని ఆరోపణ
- అదానీ కేసులో జగన్ బుక్ కావడం ఖాయమని వ్యాఖ్య



తన అవినీతి ఖ్యాతిని వైసీపీ అధినేత జగన్ విశ్వవ్యాప్తం చేసుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎద్దేవా చేశారు. రూ. 60 వేల కోట్లు దోచుకున్న జగన్ ఈడీ, సీబీఐ కేసుల్లో ఉన్నారని... అయినా 12 ఏళ్లుగా కేసులను

వివరాలు 2లో..

## హైదరాబాదులో 'రియల్' టోకరా... రూ.150 కోట్లకు ముంచేశారు!

- ఆర్జే వెంచర్స్ పై సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు
- న్యాయం చేయాలంటూ పీఎస్ ముందు ఆందోళన
- రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు కట్టామని ఆవేదన

వివరాలు 2లో..



## అనుమతుల్లేకుండా కట్టిన ఇళ్లు పేదవారివైనా కూల్చక తప్పదు



- అక్రమ నిర్మాణాలపై మానవత్వంతో ఆలోచిస్తే సమాజం బాధపడవల్సి వస్తుందని వ్యాఖ్య
- కొన్నిసార్లు మనసును చంపుకొని పని చేయాల్సి ఉంటుందన్న హైడ్రా కమిషనర్
- చెరువులను పునరుద్ధరించాలంటే ఇళ్లు కూల్చాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ
- తప్పుడు అనుమతులతో కట్టిన ఇళ్లను హైడ్రా కూలుస్తుందని వెల్లడి

వివరాలు 2లో..

## ఒప్పందం చట్ట విరుద్ధమైతే వాపస్ తీసుకుంటం

- అదాని స్కిల్ వర్సిటీకి రూ. 100 కోట్లు ఇచ్చారు
- కేటీఆర్ వంద కోట్లు ఇస్తా అన్నా తీసుకుంటం
- మా ప్రభుత్వం చట్టానికి లోబడే వ్యవహరిస్తోంది
- మోదీ ప్రధాని అయ్యాకే అదాని ఆస్తులు పెరిగాయి
- టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్

గౌతమ్ అదానీ తెలంగాణలోని స్కిల్ యూనివర్సిటీకి రూ. 100 కోట్లు ఇచ్చారని, కానీ ఆ మొత్తాన్ని రేవంత్ రెడ్డి జేబులోకి ఇవ్వలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... స్కిల్ యూనివర్సిటీకి ఎవరు ఇచ్చినా స్వీకరిస్తామని, కేటీఆర్ కూడా

వివరాలు 2లో..



## ముగిసిన ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు



- నవంబరు 11న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు
- మొత్తం 10 రోజుల పాటు సాగిన సభ కార్యకలాపాలు
- మొత్తం 59 గంటల 55 నిమిషాల పాటు సాగిన సభ
- 21 బిల్లులు, 3 ప్రభుత్వ తీర్మానాలకు ఆమోదం

వివరాలు 2లో..

# సన్నాల సంబురం... రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ

సన్నాలు పండించిన అన్నదాతల ముఖా ల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. ఇవాళ పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది.ఈ వానాకాలం సీజన్లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గతానికి భిన్నంగా దొడ్డ రకాల సాగు తగ్గి, సన్నాల సాగు పెరిగింది. సన్నాలకు సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో వీటి సాగు గతంతో పోలిస్తే ఏకంగా 61% పెరిగింది. పోయినేడు వానాకాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 %) ఉంటే.. ఈ సారి అది 40.44 లక్షల ఎకరాలకు పెరిగింది. గత ఏడాది వానాకాలంలో 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగైతే, ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. సాగు గణనీయంగా పెరగడంతో దిగుబడిలోనూ సన్న ధాన్యం రికార్డులు సృష్టిస్తోంది. ఈ యేడు సన్న వడ్ల దిగుబడి దాదాపు 93.33 లక్షల టన్నులు ఉంటుందని సర్కారు అంచనా వేసింది. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు ఏ మిల్లు చూసినా, ఏ కొనుగోలు సెంటర్ చూసినా సన్న వడ్ల రాసులే కనిపిస్తున్నా యి. సన్నవడ్ల కొనుగోలు కోసం ప్రభుత్వం 7,500 సెంటర్లు ఏర్పాటు చేసింది సర్కార్. కనీస మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇస్తోంది ప్రభుత్వం. ఖాతాల్లో ధాన్యం సొమ్ముతో పాటు

బోనస్ కూడా జమ అవుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ పలువురు రైతులకు సన్నాల బోనస్ మెస్సేజ్ లు వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందిన ఓ రైతు 46 క్వింటాళ్ల 800 గ్రాముల ధాన్యం విక్రయించగా.. 23,400 రూపాయల బోనస్ మొత్తం తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని ఆయన ఖాతాలో జమైనట్లు మెస్సేజ్ వచ్చింది.

# 'జమిలి' వచ్చినా ఏపీలో 2029లోనే ఎన్నికలు

- మొదటి పేజి తరువాయి
తీసుకుంటున్నాం. కేసును రాష్ట్ర పరిధిలో విచారించేందుకు అవకాశం ఉందా అన్న అంశంపైనా న్యాయనిపుణులతో సంప్రదించాల్సి ఉంది. ఒప్పందాల రద్దు అంశానికొస్తే.. పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోకుండా, మరోవైపు ప్రజా ప్రయోజనాలకు భంగం కలగకుండా అన్ని కోణాల్లో పరిశీలించి ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. మేం అదే చేస్తున్నాం. ఊరికనే ఏదో ఒకటి వ్యాఖ్యానం చేసేయలేం కదా' అని చంద్రబాబు వివరించారు.

**బోస్టన్ గ్రూప్ ఆధ్వర్యంలో.. స్వర్ణాంధ్ర-2047 దార్శనిక పత్రం**

ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే 'స్వర్ణాంధ్ర-2047' బాధ్యతలను ప్రభుత్వం బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ)నకు అప్పగించింది. దార్శనిక పత్రం తయారీ తర్వాత 12 నెలల పాటు కార్యక్రమ అమలుకు సంస్థ సహకారం అందిస్తుంది. దీనికి రూ.3.54 కోట్లు చెల్లించనున్నారు. ఈ మేరకు ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్‌కుమార్ శుక్రవారం పరిపాలన అనుమతులిచ్చారు.

# ఒప్పందం చట్ట విరుద్ధమైతే వాపస్ తీసుకుంటం

- మొదటి పేజి తరువాయి
వచ్చి రూ.50 కోట్లు ఇస్తామంటే తీసుకుంటామన్నారు. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు ఆన్ రికార్డ్ అన్నారు. వ్యాపారాలు జరగాలి... పెట్టుబడులు రావాలనేదే తమ ఆలోచన అన్నారు. కానీ మోసం చేస్తే కూడా విచారణ జరగాలనేది తమ డిమాండ్ అన్నారు.అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బయటపెట్టారన్నారు. అదానీ దాదాపు రూ.2 వేల కోట్ల మేర లంచాలు పంచారని ఆరోపించారు. అదానీ కుంభకోణాలపై రాహుల్ గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదన్నారు. అర్హత లేకపోయినప్పటికీ అదానీకి వేలాది కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారని ఆరోపించారు. ఆయన అవినీతిపై ఇప్పుడు అమెరికా కూడా చెప్పిందన్నారు. అదానీ వ్యవహారంపై ప్రధాని మోదీ పెదవి విప్పడం లేదని విమర్శించారు.ఈ వ్యవహారంపై తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ అండతో

అదానీ విచ్చలవిడిగా సంపద పెంచుకున్నారని ఆరోపించారు. జేపీసీ విచారణ జరిపి అదానీ తప్పులు బయటపడితే మోదీ ప్రధాని పదవి నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. తక్షణమే అదానీని అరెస్ట్ చేయాలని మహేశ్ కుమార్ డిమాండ్ చేశారు.

# అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే పరిస్థితి లేదు

## జగన్ ను ఉద్దేశించి గోరంట్ల బుచ్చయ్య చౌదరి

- మొదటి పేజి తరువాయి
నడుపుకుంటూ వెళుతున్నారని విమర్శించారు. జైలుకు వెళ్లకుండా కేసులను ఎలా పొడిగించుకోవాలో తెలిసిన వ్యక్తి జగన్ అని అన్నారు. అలాంటి వ్యక్తికి రూ. 1,750 కోట్లు లంచం తీసుకోవడం ఒక లెక్కా? అని ప్రశ్నించారు. ఇండియాలో అయితే కేసులు వాయిదా వేయించుకోవచ్చని... అమెరికాలో వాయిదా వేయించుకునే అవకాశం లేదని చెప్పారు. అదానీ నుంచి లంచం తీసుకున్న కేసులో జగన్ బుక్ కావడం ఖాయమని అన్నారు.అదానీతో

జగన్ అనేక ఒప్పందాలు చేసుకున్నారని బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఒక తెలుగువాడు నిర్వహిస్తున్న గంగవరం పోర్టును జగన్ అక్రమంగా అదానీకి కట్టబెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్ అవినీతి పరాకాష్ఠకు చేరుకుందని అన్నారు. తాడేపల్లిలోని నివాసానికి ప్రభుత్వ ఖర్చుతో ఇనుప బారికేడ్లు పెట్టుకున్నారని బుచ్చయ్య చౌదరి విమర్శించారు. సీఎంగా ఎక్కడ పర్యటనకు వెళ్లినా చెట్లు కొట్టేయడం, దుకాణాలను మూసేయడం, పరదాలు కట్టుకోవడం చేసేవారని... ఇంత పిరికివాడు సీఎం ఎలా అయ్యాడని ఎద్దేవా చేశారు.

# ముగిసిన ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటితో ముగిశా యి. విజన్ డాక్యు మెంట్-2047పై చర్చ అనంతరం అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది. నవంబరు 11న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు జరిగాయి. మొత్తం 59 గంటల 55 నిమిషాల పాటు సభా కార్యకలాపాలు కొనసాగాయి. ఈ సమావేశాల్లో ఏపీ అసెంబ్లీలో మొత్తం 21 బిల్లులు ఆమోదం పొందాయి. 3 ప్రభుత్వ తీర్మానాలకు ఆమోదం లభించింది. అసెంబ్లీలో వివిధ చర్చల్లో 120 మంది సభ్యులు పాల్గొన్నారు.

# ఏసి సభ్యులు గా బీవీ జయ నాగేశ్వర రెడ్డి ,హర్షం వ్యక్తం చేసిన....

## పట్టణ టీడీపీ 5వ వార్డు మాజీ కౌన్సిలర్,పట్టణ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షుడు ఈ. రంగస్వామి గౌడ్



ఏపి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పద్దుల కమిటీ( పీఏసి) సభ్యులుగా ఎమ్మిగనూరు ఎంఎల్ఏ బీవీ జయ నాగేశ్వర రెడ్డి ను ఎన్నుకున్నారు.శుక్రవారం టిడిపి వర్గాలు తెలియజేశాయి. జయ నాగేశ్వర రెడ్డి పై నమ్మకంతో ప్రజా పద్దుల కమిటీ సభ్యులు గా ఎన్నుకున్న చంద్ర బాబు,పవన్ కళ్యాణ్ లకు ఎమ్మిగనూరు టిడిపి పట్టణ టీడీపీ 5వ వార్డు మాజీ కౌన్సిలర్,పట్టణ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షుడు ఈ. రంగస్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ,కృతజ్ఞతలు తెలిపారు.

# IKP సెంటర్ రంగాపురంలో ప్రారంభించిన నాయకులు మరియు రైతులు



**మార్కెట్ డైరెక్టర్ పి. రామకోటి**

ఎబ్బేరు మండలం రంగాపూర్ గ్రామంలో CC వెంకట్రాములు గ్రామ సంఘం అధ్యక్షులు ఎస్. జ్యోతి ఎస్. సంతోషమ్మ ఎస్. పార్వతి ఎస్. భాగ్యమ్మ యం.లక్ష్మి బుక్ కిపర్ పి. మన్విత BRS సీనియర్ నాయకులు పెద్దింటి వెంకటేష్ మరియు రైతులు వేణుగోపాల్ రెడ్డి. నరేందర్ రెడ్డి. సోలాపురం బీసన్న. చెంద్రాయుడు. మన్నేం. పెండంరాముడు. గొల్ల బీసన్న. మసీద్ బీసన్న. సంజీవ్. కృష్ణ. విక్రమ్. పిట్ట నాగేంద్రం. లక్ష్మణ. సాయిలు. ఆంజనేయులు. అర్జున్. మధు. మూర్తి. విష్ణు. నాగేష్. మరియు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనలో వివరాలు నమోదు చేయించుకున్న కవిత

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కులగణనలో తన వివరాలను నమోదు చేయించుకున్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని కవిత ఇంటికి కులగణన అధికారులు వచ్చారు. కవిత అధికారులకు సహకరించి వివరాలను నమోదు చేయించుకున్నారు.

**కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు తెలంగాణ జాగృతి నివేదిక**

కుల సర్వే, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపుపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక అందించాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి అధ్యక్షురాలు కవిత డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావుకు నివేదికను అందించనున్నారు. శుక్రవారం కవిత నివాసంలో తెలంగాణ జాగృతి నాయకులు, ముఖ్య కార్యకర్తలు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కులగణన, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై కొన్ని నెలల క్రితం జాగృతి అధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించింది. ఆ సమావేశాల్లో తెలంగాణ జాగృతి నాయకులు, బీసీ సంఘాల నేతలు, మేధావులు, జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు పాల్గొని అభిప్రాయాలను తెలియజేశారు. వాటిని క్రోడీకరించి తెలంగాణ జాగృతి నివేదికను రూపొందించింది. జిల్లాల వారీగా పూర్తి వివరాలు, బీసీల లెక్కలతో తెలంగాణ జాగృతి సమగ్ర నివేదికను రూపొందించింది. ఈ నివేదికను కమిషన్‌కు అందించాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది.

# రేవంత్.. అదానిని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలె..అగ్రిమెంట్లన్నీ రద్దు చేయాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదానిని బ్లాక్ లిస్టులో పెట్టాలని, ఆయన కంపెనీలతో చేసుకున్న అగ్రిమెంట్లను రద్దు చేయాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఇవాళ లోటస్ పాండ్ లో ఆమె విలేకరులతో మాట్లాడారు. తాను జగన్ అవినీతిపై మాట్లాడుతున్నందనే ఆస్తిపంపకాలు చేయడం లేదని అన్నారు. జగన్, అదాని బంధంపై తనదైన శైలిలో విమర్శలు చేశారు. 2021లో ఏపీ ప్రభుత్వానికి ముడుపులు ముట్టినట్టు జస్టిస్ డిపార్ట్మెంట్ ఆఫ్ యూఎస్ఏ చెబుతోందని షర్మిల అన్నారు. ఇందులో ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కి ఇచ్చినట్టు వెల్లడించారని అన్నారు. ఆయన పేరు డైరెక్టుగా చెప్పకున్నా సీఎం అని ప్రస్తావించిందన్నారు. పవర్ సప్లై లో ఏపీ సీఎం ను గౌతం అదానీ జగన్ ను కలిసి మీకు ఏమి కావాలో ఇస్తామని ప్రామిస్ చేశారని ఆరోపించారు. అమెరికా కు జగన్ డైరెక్ట్ ఇంట్రెస్ట్ పార్టీ కాదు కాబట్టే జగన్మోహన్ రెడ్డి పై కేసు నమోదు కాలేదన్నారు. 1750 కోట్ల రూపాయలు జగన్ కు లంచం ఇచ్చారని స్పష్టంగా పేర్కొన్నారని షర్మిల చెప్పారు. అమెరికా బయట పెట్టే వరకు మనకు తెలియక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మన దేశంలో ఉన్న సీబీఐ, ఐటీ, ఏం చేస్తున్నాయని ఆమె ప్రశ్నించారు. అదానీ దేశ పరువు తీస్తే, జగన్ ఏపీ పరువు తీశారని ఆరోపించారు. గన్నవరం, కృష్ణపట్నం పోర్టులను అదానికి జగన్ ఎందుకు కట్టబెట్టారని అన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని అదానికి అప్పనంగా రాసిచ్చారని ఆరోపించారు. తన బిడ్డలపై ప్రమాణం చేసి చెప్తున్నానని, ప్రభాస్ ఎవరో తనకు తెలియదని అన్నారు. తనకు ప్రభాస్ తో సంబంధం అంటగట్టి వైసీపీ సైన్యమే దుష్ప్రచారం చేసిందని అన్నారు. వైఎస్ జగన్ కు చెల్లె మీద ప్రేమ ఉంటే బాలకృష్ణ బిల్డింగ్ లో ఉన్న ఐపీ అడ్రెస్ నుంచి హీరో ప్రభాస్ , నాకు సంబంధముంది అని ప్రచారం చేశారు అంటున్నారని, ఆయన సీఎం అయ్యాక ఎందుకు విచారణ జరిపించలేదని అన్నారు. జగన్ నా వీడియో ప్రెస్ మీట్ లో చూపించి మీకు అనుకూలఅంగ ఉపయోగించుకున్నారని ఆరోపించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టుల మృతి!

ఛత్తీస్‌గఢ్ లోని కొం టాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది మావో యిస్టులు మరణిం చారు. భెజ్జీ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజా మున ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ ధ్రువీకరిం చారు. ఘటనాస్థలి నుంచి భద్రతా దళాలు మూడు ఆటోమేటిక్ తుపాకులు సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోకి నక్సలైట్లు ప్రవేశిస్తున్నారనే పక్కా సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) ఈ ఆపరేషన్ చేపట్టింది.కాగా, ఎన్‌కౌంటర్ జరిగినట్లు బస్తర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి.సుందర్‌రాజ్ కూడా ధ్రువీకరించారు. అయితే, మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం ఇంకా కాల్పులు జరుగుతూనే ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ పేర్కొంది. ఇదిలాఉంటే.. గత నెలలో ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్-దంతెవాడ సరిహద్దుల్లోని అటవీప్రాంతంలో 31 మంది మావోయిస్టులను భద్రతా దళాలు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్ సమయంలోనూ భద్రతా దళాలు భారీ మొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి.

# రాహుల్ గాంధీ, ఖర్గేకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు

లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు మహారాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే రూ.100 కోట్లకు పరువు నష్టం నోటీసులు పంపించారు. తన క్లయింట్‌పై వారు తప్పుడు ఆరోపణలు చేశారంటూ వినోద్ తరపు న్యాయవాది ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులు అందిన 24 గంటల్లో కాంగ్రెస్ నేతలు తన క్లయింట్‌కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు ఆంగ్ల, మూడు ప్రాంతీయ భాషా పత్రికల్లో మొదటి పేజీలో బహిరంగ క్షమాపణ కోరుతూ ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే వారిపై క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని గంటల ముందు అధికార, విపక్షాల మధ్య హైడ్రామా నడిచింది. పాల్ఘర్ జిల్లాలోని విరార్ ప్రాంతంలో ఉన్న ఓ హోటల్లో బీజేపీ నేతలు డబ్బులు పంచుతున్నారని బహుజన్ వికాస్ అఘాడి పార్టీ ఆరోపించింది. బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని వినోద్ తావ్డే, ఇతర బీజేపీ నేతలు డబ్బులు పంచుతున్నట్లు ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది.

ఎన్నికలను ప్రభావితం చేయడానికి బీజేపీ డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఈ ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలకు వినోద్ తావ్డే పరువు నష్టం నోటీసులు ఇచ్చారు.

# హైదరాబాదులో 'రియల్' టోకరా... రూ.150 కోట్లకు ముంచేశారు!

హైదరాబాదులో భారీ రియల్ ఎస్టేట్ మోసం తెరపైకి వచ్చింది. ఆర్జే వెంచర్స్ అనే సంస్థ ప్రీ లాంచ్ పేరుతో 600 మంది నుంచి రూ.150 కోట్లు వసూలు చేసి, నిలువునా ముంచేసింది. ఇవాళ ఆర్జే వెంచర్స్ బాధితులు సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పీఎస్ ముందు వారు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, తమకు న్యాయం చేయాలని కోరారు. నారాయణఖేడ్, పటాన్ చెరు, ఘట్ కేసర్ ప్రాంతాల్లో అపార్ట్ మెంట్లు, ఫామ్ ల్యాండ్ పేరుతో ఆర్జే వెంచర్స్ సంస్థ కస్టమర్లకు కుచ్చుటోపి పెట్టింది. భారీగా డబ్బు వసూలు చేసిన ఈ వెంచర్స్ సంస్థ నాలుగేళ్లు గడుస్తున్నా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో, డబ్బు చెల్లించిన వారు లబోదిబోమంటున్నారు. 2020లో రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు డబ్బు కట్టామని, సంస్థను ఎన్నిసార్లు అడిగినా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని బాధితులు వాపోయారు. ఆర్జే వెంచర్స్ ఎండీ భాస్కర్ గుప్తా, సంస్థ డైరెక్టర్ సుధారాణి మాటలు నమ్మి డబ్బులు కట్టామని బాధితులు చెబుతున్నారు. గట్టిగా నిలదీస్తే, కొందరికి చెక్కులు ఇచ్చారని, కానీ అవి బౌన్స్ అయ్యాయని వారు వెల్లడించారు.

# అనుమతుల్లేకుండా కట్టిన ఇళ్లు పేదవారివైనా కూల్చక తప్పదు

అనుమతులు లేకుండా కట్టిన ఇల్లు పెద్దవాళ్లవైనా... పేదవారివైనా కూల్చక తప్పదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల విషయంలో మానవత్వంతో ఆలోచించాల్సి వస్తే సమాజమంతా బాధపడవలసి వస్తుందని, కాబట్టి కొన్నిసార్లు మనసును చంపుకొని పనిచేయాల్సి వస్తుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాల తొలగించడంతో పాటు చెరువుల్లో కొత్త నిర్మాణాలు లేకుండా అడ్డుకోవడమే హైడ్రా బాధ్యత అన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధించి నీటి విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్, విలేజ్ మ్యాప్‌ను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. అమీన్‌పూర్ చెరువు తూములు మూసేయడం వల్లనే లేఅవుట్‌లు మునిగినట్లు చెప్పారు. ఎఫ్‌టీఎల్ లెవల్‌ను పరిగణనలోకి తీసుకొని చెరువులను సర్వే చేయిస్తామన్నారు. తప్పుడు అనుమతులతో కట్టిన ఇళ్లను, అనుమతులను రద్దు చేసిన ఇళ్లను మాత్రమే కూల్చేస్తున్నట్లు చెప్పారు.కొంతమందిపై చర్యలు తీసుకోవడం వల్ల హైడ్రా చేస్తున్న పని అందరికీ తెలుస్తోందన్నారు. హైడ్రా కారణంగా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లపై చర్చ జరుగుతోందని, అందరికీ వీటి గురించి అవగాహన వచ్చిందన్నారు. అక్రమ నిర్మాణాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు చెప్పారు. చెరువులు ఆక్రమణలకు గురికాకుండా స్థానికులు కూడా నిఘా పెడుతున్నారన్నారు.

# గొంది గూడెం ఆశ్రమ పాఠశాల అవినీతికి అడ్డా

- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం
- హెచ్ఎం, వార్డెన్ ల, పై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి




**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 22,**అశ్వాపురం మండల గొందిగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలని సందర్శించిన ఏఐఎస్ఎఫ్ బృందం పలు సమస్యలను వెలికి తీశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, పవన్ సాయి మాట్లాడుతూ... అశ్వాపురం గొందిగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులు పేద గిరిజన విద్యార్థులని వాళ్లకి ప్రభుత్వం సప్లై చేసే జీసీసీ నుండి సరఫరా అవుతున్న పప్పు, ఉప్పు మంచి నూనె, బియ్యాన్ని మొదలగు సరుకులను పక్క దారికి తరలిస్తూ గిరిజన విద్యార్థులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా హెడ్మాస్టర్, హెడ్ క్వార్టర్ లో ఉండకుండా పాల్వంచ నుంచి రావడంతో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలైన కడుపులో నొప్పి, జ్వరం వచ్చినా, పట్టించు కునే పరిస్థితే లేదని పలు ఆరోపణలు చేశారు. అదేవిధంగా అటెండెన్స్ విషయంలో కూడా అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆశ్రమ పాఠశాలలో ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే విచ్చలవిడిగా అవినీతి జరుగుతుందని, తక్షణమే ఈ ఆశ్రమ పాఠశాలలో ఉన్నతాధికారులు స్పందించి వార్డెన్, హెచ్ఎంలను సస్పెండ్ చేయాలని పవన్ సాయి డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తూ, హాస్టల్లో ఉండటానికి విద్యార్థులు భయాందోళన గురవుతున్నారని, విద్యార్థులు గోడలు దూకి పారిపోయే ప్రయత్నం చేస్తున్నారని వార్డెన్ విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ మెనూ పాటించకుండా ఎక్కువ మొత్తం అటెండెన్స్ వేసుకుంటూ ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్నారని వెంటనే ఐటీడీఏ పీవో స్పందించి చర్యలు తీసుకోవాలని పవన్ సాయి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి, అక్కినపల్లి నాగేంద్రబాబు, కమల్ రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,** కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీ లైన్లో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీ లైన్ లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారూ. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించారి. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 16 వాహనాల ను సీజ్ చేశారు. అదే విధంగా 11 వాహనాల కు 2400/- రూపాయల జరిమానా విధించారు. ఇద్దరు బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి సుమారుగా 14 వేలు రూపాయల మద్యం బాటిల ను సీజ్ చేశారు. అనంతరం కూలీ లైన్ కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక మరియు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల తో మాట్లాడి వాటి పరిష్కారాని కి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రచార రధాలు ప్రారంభం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 22,** రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం విజయవంతంగా ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ప్రభుత్వ పథకాల పై విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు రెండు ప్రచార రథాలను అందుబాటు లోకి తెచ్చారు. శుక్రవారం వాటిని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సుజాతనగర్ మండల పరిధిలో తహసిల్దార్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలి కళాజాత బృందాలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఆట పాటలతో ప్రదర్శనలు ఇస్తూ ప్రజలకు వివరిస్తున్నారు....

# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండల కేంద్రంలో సుందరయ్య నగర్ కాలనీ భద్రాచలం మండల అధ్యక్షులు బోడ వీరేందర్ నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ చేతుల మీదన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు ధరవత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ ఎనిమిదోవ తారీఖున మొదలుకానుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి లంబాడి బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గూడాల ను పంచాయతీలుగా సాధించుకోవడం జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదల తో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ని ఫిబ్రవరి 15 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడం లో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిమాండ్ల సాధన తో పాటు వివిధ సమస్యలు పరిష్కరించి గిరిజన జాతి పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం సేవాలాల్ సేన అని చెప్పారు గిరిజన చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గిరిజనులకు



రాజ్యాంగంలో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు ఈ నేపథ్యంలో సామాజికంగా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులను చూస్తుంటే గిరిజన జాతిని అణిచి వేయుటకు బలమైన కుట్ర జరుగుతుందనేది అర్థమవుతుందని అన్నారు అందుకు మనకు మనమే రక్షించుకుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలువుల కు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారా లు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలి ఐదో ఆరవ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి జీవో నెంబర్ 3ను పునర్దించి చట్టబద్ధత కల్పించాలి 100% అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించాలి పోడు పట్టాలు రాని గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి 20 ఎకరాలకు రైతు భరోసా పెంచాలి ప్రైవేట్ పరిశ్రమ రంగాలలో సమతా జడ్జిమెంట్ నిబంధనలు అమలు చేయాలి ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానికులకే కల్పించాలని అదేవిధంగా మన లంబాడి బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు

ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి భూక్య కిషన్ నాయక్, భుక్య రమేష్ బానోత్ శంకర్, బుక్య రవి, వాంకుడోత్ తవు, వాంకుడోత్ ప్రతాప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న భద్రాచలం సేవ తత్ పరులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,**చర్ల మండలానికి చెందిన మడకం దీపక్ అనే బాలుడు గత రెండు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు దీపక్ కుటుంబం చాలా నిరు పేదరికము కనీసం మూడు పూటలు తినడానికి కూడా తిండి లేని దీనస్థితిలో ఉన్నారు ఆసుపత్రిలో చేరినప్పటి నుండి కనీసం ఒక పూట అన్నం తినడానికి కూడా తన దగ్గర ఆర్థిక స్తోమత కూడ లేని ఈ నిరుపేదరాలుని ఆమె స్థితిగతులను తెలుసుకొని ఈరోజు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెకు ఆర్థిక సాయంన్ని డాక్టర్ లయన్ గోళ్ల భూపతిరావు మరియు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు అందజేసినారు రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు వరుసలో ఉంటామన్నారు ఆ కుటుంబానికి మానవత వాదులు స్వచ్ఛంద సంస్థలు ఆమెను ఆదుకోవాలని వారు కోరినారు.

# మాలల సింహగర్జన ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి.

**భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,**భద్రాచలం పట్టణ అధ్యక్షులు దేగల శివ అధ్యక్షతన స్థానిక ఏ ఎం సి కాలనీ లో జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాల మహనాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని డిసెంబర్ ఒకటవ తేదీన జరుగుతున్న మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని స్థానిక ఏ ఎం సి కాలనీలో పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉద్యోగులు విద్యార్థులు మహిళలు ప్రతి ఒక్కరు నా మాల రక్త సంబంధీకులు అందరూ ఈ యొక్క సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున పాల్గొనాలని మాలలంతా ఐక్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క



కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దేగల శివ అల్లాడి సత్యవతి, చినిగిరి సుజాత, సునీత, జ్యోతి రత్నకుమారి, భరణి, శిరీష, పల్లపు ఆదిలక్ష్మి, గడదేసి సుధా,సుహాసిని, హంస వేణి,దాసరి సుబ్బలక్ష్మి, నాగమణి, కుసుని మంజు వాణి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలలో ఉచిత ఆయుర్వేద శిబిరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,**ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య వైద్య శిబిరాలను నిర్వహిస్తుంది. "మాత రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదరాబాద్ వారి సౌజన్యంతో కొత్తగూడెం ఏరియా లో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని శనివారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు రుద్రంపూర్ సేవా సెంటర్ నందు, ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడునని కొత్తగూడెం జనరల్ మేనేజర్, ఎం.షాలెం రాజు ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాదు కు చెందిన డాక్టర్ విశ్వనాథ మహర్షి ఫోన్ నెంబర్ 9849574706 చే ఈ ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించ బడనని డాక్టర్ ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభపక్ష లేకుండా తగు మూల్యం తో ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్, ఫీవర్, బిపి, మధుమేహం, చర్మవ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నిటి నుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్ధతులు సూచనలు, సలహాలు ఇస్తారని తెలియజేశారు. కావున కొత్తగూడెం పరిసర ప్రజలు కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిబిరంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజు కోరారు.

# మాజీమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరిని కలిసిన అక్షర మహిళా మండలి



**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 22,**ఖమ్మం మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ని మణుగూరు అక్షర మహిళా మండలి సభ్యులు కలిసినారు. ఈ సందర్భంగా వారు మణుగూరు రావలసిందిగా కోరగా త్వరలో వస్తానని రేణుకా చౌదరి హామీ ఇచ్చారని జిల్లా నాయకులు గురిజాల గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, బోడ్డు సౌజన్య పలువురు మహిళలు పాల్గొన్నారు

# సామాజిక సేవా కార్యకర్తల చే నోటుపుస్తకాల వితరణ



**పలమనేరు నియోజకవర్గం, నవంబర్ 21, సి కె న్యూస్**
సమాజంలో వ్యక్తులుగా ఉన్న ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత ఉండాలి.

సామాజిక బాధ్యతని ఎరిగి, తన వంతు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ... పలమనేరు సామాజిక సేవా కార్యకర్తగా పేరొందిన పి మధుమోహన్రావు మరియు సుకన్య, శిరీషలచే ఈరోజు నోటు పుస్తకాల వితరణ.

ఈరోజు పలమనేరు పట్టణంలో గల ఎంపీపీఎస్ సౌత్ స్కూల్ నందు, పలమనేరు సామాజిక సేవా కార్యకర్తలైన, పి మధుమోహన్రావు, సుకన్య శిరీషలచే ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు పిల్లలకు..బిస్కెట్లు, చాక్లెట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేసర్లు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా, సామాజిక సేవా కార్యకర్తలు పిల్లలు బాగా చదివి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షిస్తూ....పిల్లలను ఆశీర్వదించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవతి, ఉపాధ్యాయులు కళావతి , సతీష్ కుమార్ మరియు సామాజిక సేవా కార్యకర్తలైన పి మధు మోహన్ రావు, శిరీష సుకన్య మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# అశ్వరావుపేట నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో 108 వాహనం ఏర్పాటు చెయ్యాలి.

- ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారికి వినతి పత్రం ఇచ్చిన ఆదివాసీ నాయకులు తంబల్ల రవి
- గర్భిణీ స్త్రీలు మరియు ప్రమాద బాధితులు అందుబాటులో లేని 108 వాహనం
- ఇతర మండలాల నుంచి 108 వాహనం వచ్చేసరికి గాల్లో కలుస్తున్న ప్రాణాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అశ్వరావు పేటలో అత్యవసర పరిస్థితిలో ఉపయోగపడే 108 వాహనం అందుబాటు లో లేకపోవడం చాలా దురదృష్టకరం అని, మండల వ్యాప్తంగా మారుమూల ఏజెన్సీ గ్రామాల నుంచి వైద్యం కోసం అశ్వరావుపేట రావాల్సి ఉంటుంది, గర్భిణీ స్త్రీలకు మరియు ప్రమాద బాధితుల కు ఈ మండలంలో 108 వాహనం అందుబాటు లో లేకపోవడం వల్ల ఏదైనా అత్యవసరం అయినప్పుడు దమ్మపేట లేదా అన్నపురెడ్డిపల్లి నుంచి 108 వాహనం రావాల్సి ఉంటుంది,ఇతర మండలాల నుంచి 108 వచ్చేసరికి చాలా టైం పడుతున్నది, ఈలోపు ప్రథమ చికిత్స అందక చాలా మంది ప్రాణాలు గాలి లో కలిసిపోతున్నవి ,స్థానిక ఎమ్మెల్యే స్పందించి అశ్వరావుపేట మండలానికి ప్రత్యేకంగా ఒక 108 వాహనం ఏర్పాటు చేయాలని ఆదివాసీ నాయకులు తంబల్ల రవి డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో కారం నాగేంద్ర బాబు,తోట రాజా పాల్గొన్నారు.

# ఐదు పంచాయతీల పంచాయతీ తేలేది ఎన్నడు.

- ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయిన తెగని పంచాయితీ.
- బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షునిగా కొండ చరణ్ నియామకం.
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,**భద్రాచలం అభివృద్ధికి ఐదు పంచాయతీల సమస్య పరిష్కారం కాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా గురువారం సుభాష్ నగర్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని భద్రాచలం ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రులు భేటీ అయిన విలీన పంచాయితీల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు.పట్టణంలో సేకరించిన చెత్తను డంపు చేసేందుకు డంపింగ్ యార్డ్ లేకపోవడంతో కరకట్ట దగ్గర గోదావరి ఒడ్డున చెత్తను డంపు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.తెలంగాణ ప్రాంతం కోసం ఎట్టపాక లో ఏర్పాటుచేసిన జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆంధ్ర ప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో ఈ ప్రాంత వాసులకు పాలిటెక్నిక్ చదువు దూరమైందన్నారు.ఈ ఐదు మండలాల సమస్య పరిష్కారం అయితే తప్ప భద్రాచలం అభివృద్ధి సాధ్యమయ్యేలా లేదని, భద్రాచలంలో విస్తీర్ణం లేకపోవడంతో ఇండ్లలోని చెత్తను కూడా బయట వేసుకోలేని సమస్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరదలు వచ్చినప్పుడు మాత్రమే ప్రభుత్వాలకు భద్రాచలం గుర్తుకు వస్తుందని వరదల సమయంలో హామీలు ఇచ్చి మర్చిపోవడం పరిపాటిగా మారిందని విమర్శించారు.వరద ముంపు నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,కరకట్ట ఎత్తును పెంచాలని, దక్షిణ అయోధ్య పేరు గాంచిన భద్రాచలం ఆలయానికి 11 ఏళ్ళుగా కమిటీ నియమించక పోవడంతో అభివృద్ధి కుంటుపడిందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆలయ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షునిగా కొండ చరణ్ ను నియమించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్, జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, స్టాలిన్, వినోద్, కొప్పుల నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,** పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు శుక్రవారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతముల తో వైభవముగా అభిషేకము నిర్వహించ బడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు

# కార్తీకమాసం సామూహిక వనభోజనాలు.

- వలిగొండ పట్టణ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీ వాసులు .





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 22.**శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకమాసం పురస్కరించుకొని గాంధీనగర్ కాలనీ అధ్యక్షుడు కొండపర్తి బాలచారి ఆధ్వర్యంలో సామూహిక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన మహిళలు, పురుషులు, పిల్లలు ఉదయాన్నే గ్రామాలకు దూరంగా ఉన్న పచ్చని చెట్ల క్రిందికి చేరి అందరూ కలిసి వంటలు తయారుచేసి సామూహికంగా వనభోజనాలు చేశారు. అనంతరం గాంధీనగర్ కాలనీవాసులు ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా కొద్దిసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో బొడిగె దశరథ, పున్న ఆంజనేయులు, చెరుకు చంద్రయ్య, గంజి నారాయణ, అప్పిశెట్టి నరేందర్, కీర్తి సోమేశ్, ఎగ్గె రాజు, నామాల జగన్, డాక్టర్ వెంకటేశం, బొమ్మగాని వెంకటేశం, రాపోలు శ్రీనివాస్, డోగిపర్తి సంతోష్, అప్పిశెట్టి సంతోష్, ములుగు రవి, గంజి వెంకటేశం, రచ్చ సంతోష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి.

- ఐ లు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 2 2.** దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని వెంటనే దాడులను అరికట్టాలంటే న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు భువనగిరి లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, న్యాయవాదులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా కఠిన చట్టాలను తీసుకురావాలని కోరారు, యాదాద్రి భువనగిరి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన కోర్టులలో ఈ కోర్టు యాప్ ను ఏర్పాటు చేయాలని ఖాళీగా ఉన్న ఆఫీసర్ లను నియమించాలని వారు కోరారు. కొత్తగా న్యాయవాద వృత్తిలో వచ్చిన జూనియర్ న్యాయవాదులకు 5000 వేలు స్టైఫండ్ ఇవ్వాలని,2019 తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్లో నమోదు చేసుకున్న న్యాయవాదులకు హెల్త్ కార్డులు లేవని, అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు. మహిళా న్యాయవాదులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బోల్లెపల్లి కుమార్, సీనియర్ న్యాయవాది బొమ్మ వెంకటేష్, జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, జిల్లా కమిటీ సభ్యులు యాదాసు యాదయ్య, ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డి నరహరి తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ సబ్ జైలు భద్రాచలం ను సందర్శించిన న్యాయమూర్తి జి.భానుమతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 22,** స్పెషల్ సబ్ జైలు భద్రాచలం ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శు క్రవారం సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి విచారణ ఖైదీల సమస్యలను మరియు వారికి కల్పిస్తున్న మౌలిక వసతులు, ఆహారం, ఆరోగ్యం తదితర అంశాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళా ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిలు శిక్ష అనంతరం జైలు నుండి బయటికి వెళ్లిన తర్వాత సత్ప్రవర్తన కలిగి ఉండి ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని అన్నారు. ఖైదీలు ఏదైనా కేసులలో బెయిల్ కోసం దరఖాస్తును ఇచ్చేటప్పుడు వారి ఆర్థిక పరిస్థితులను మరియు కేసు తీవ్రతను బట్టి ఉచిత న్యాయ న్యాయ సహాయం ను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, స్పెషల్ సబ్ జైల్ సూపరిడెంట్ ఉపేందర్, న్యాయవాది మెండు రాజమల్లు, భద్రాచలం జైలు విస్టింగ్ లాయర్స్ బాసం శారద, జైలు క్లినిక్ మెంబర్స్ అడ్వకేట్స్ బండారు రమేష్, సంధ్య పాల్గొన్నారు.

# మండలం లో మావోయిస్టుల దుశ్చర్య:





- పంచాయతీ కార్యదర్శితో పాటు మరొకరిని..
- ఒకే ఇంట్లో ఇద్దరు అన్నాతమ్ములను నరికి చంపినా మావోయిస్టులు

**సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్:**

ములుగు జిల్లా వాజేడు మండలం లో దారుణ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల ఇన్ఫార్మర్ల నెపంతో ఇద్దరు వ్యక్తులను మావోయిస్టులు దారుణంగా హత్య చేశారు. ఈ నేపథ్యంలో ఏజెన్సీలో మరోసారి అలజడి నెలకొంది.వివరాల ప్రకారం.. ములుగు జిల్లా వాజేడులమండలం పెనుగోలు గ్రామం లో మావోయిస్టులు రెచ్చిపోయారు. పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో ఇద్దరు వ్యక్తులను మావోయిస్టులు దారుణంగా హత్య చేశారు. ఈ సందర్భంగా మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ఈ లేఖలో?.. మృతులను పలుమార్లు హెచ్చరించినా వారు తీరు మార్చుకోలేదు ఎప్పటినుండో గ్రామం లో ఉంటూ పార్టీ కదలికలను తన అనుచరులతో పోలీసులకు తెలిపేవాడు అని చత్తీస్గడ్ రాష్ట్రం లోని సరిహద్దు ప్రాంతాలైన లంకపల్లి ,జన్నప్ప, ఉట్లా,శ్యామలదొడ్డి మొదలైన ప్రాంతాలలో, తమ స్నేహితుల ద్వారా దళం కదలికను తెలుసుకొని పోలీసులకు చేరవేసేవాడని చాలా దాడులకు కారకుడని పేర్కొన్నారు.

ఇక, మృతిచెందిన వారిని ఉయిక రమేష్, ఉయిక అర్జున్‌గా గుర్తించారు. రమేష్.. పేరూరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వీరిద్దరి హత్య నేపథ్యంలో ఏజెన్సీలో మళ్లీ అలజడి నెలకొంది. ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మృతుడు రమేష్ భార్యను మీడియా వివరాలు అడగగా గురువారం రాత్రి ఇద్దరం కలిసి భోజనం చేశామని తన భర్త అందరికంటే ముందుగానే నిద్రపోయాడని సుమారు 11గంటల సమయం లో కొంతమంది గొడ్డలితో దాడి చేశారాని తను లేచి రెండుసార్లు అడ్డుకున్న మళ్ళీ మళ్ళీ దాడి చేసి నరకారు అని కన్నీటి పర్యాంతం అయింది.

ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు చనిపోవడం తో ఆకుటుంబం లో తీవ్ర విషాదం నెలకుంది.

ఈ దారుణ హత్యకు సంబంధించి సమాచారం అందడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

# వాడ వాడనా సిపిఐ శతాబ్ద ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

- అశ్వాపురం మండలంలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం
- సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్



**సి కె న్యూస్, పినపాక నియోజక వర్గం వంబర్ 22,**అశ్వాపురం గురువారం రాత్రి అమేర్ద గ్రామం, అంబేద్కర్ నగర్ లో, సీతారాంపురంలో అక్కినపల్లి నాగేంద్రబాబు అధ్యక్షత సిపిఐ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, జరిగిన సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి,అనంతనేని సురేష్ మాట్లాడుతూ..

పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా గ్రామాల్లో సిపిఐ పార్టీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దీనికోసం పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

అధికారంలో ఉన్న లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా పనిచేస్తుందని అందుకోసం పార్టీని ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. యువత ముందుకు రావాలని పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలని దీని కోసం పెద్ద ఎత్తున గ్రామాల్లో కదలిక తీసుకురావాలని, యువత రాజకీయాలకు వచ్చినప్పుడే పార్టీ బలంగా ఉంటుందని పిలుపునిచ్చారు,,

అనంతరం శాఖ సమావేశంలో 11 మందితో సిపిఐ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి, రాయపూడి రాజేష్, ఇసంపల్లి తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి నాలుగు లక్షల ఆర్థిక సహాయం....!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 22,**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాకాస పురుగుల మందు సేల్స్ మేనేజర్ అనిల్ కుమార్ కుటుంబానికి ఆ పురుగుల మందు కంపెనీ నుండి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం మృతుడి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా కంపెనీ రీజినల్ మేనేజర్ వెంకట రెడ్డి మాట్లాడుతూ అనిల్ కుమార్ నాస్క కంపెనీలో సుదీర్ఘకాలంగా మార్కెటింగ్ అధికారిగా సేవలందించారని గుర్తు చేశారు. అకస్మాత్తుగా గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అనిల్ కుమార్ మృతి చెందటం దురదృష్టకరమని అన్నారు. కంపెనీలో పనిచేస్తే కార్మికుల కైనా ఉద్యోగస్తుల కైనా కంపెనీ ఎప్పుడు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అకస్మాత్తుగా మృతి చెందిన అనిల్ కుమార్ కుటుంబానికి నాలుగు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించామని భవిష్యత్తుల కుటుంబానికి అన్ని విధాల అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారి సత్తిరాజు సంస్థ ఉద్యోగులు రవి. పోలిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్లో తమ కుటుంబ వివరాలు లేకపోవడంతో కంగు తిన్న రైతు

ప్రభుత్వ సబ్సిడీ అందేటట్లు అధికారులు సహకరించాలి



**సి కె న్యూస్, పినపాక, నియోజకవర్గం నవంబర్ 22,**పినపాక మండలానికి చెందిన రైతు గృహజ్యోతి సబ్సిడీ కోసం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఆన్లైన్ లో అసలు కుటుంబ వివరాలు లేకపోవడంతో కంగుతిన్న రైతు. ఈ సంఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి ... పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి చెందిన బత్తుల చిన లక్ష్మీనారాయణ శు క్రవారం నాడు తన గృహావినియోగానికి సంబంధించిన సబ్సిడీ కోసం ప్రజాపాలన దరఖాస్తు రసీదు తో మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాడు. ప్రజాపాలన దరఖాస్తు రశీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో వివరాల కోసం తనిఖీ చేసిన అధికారులు అసలు కుటుంబ వివరాలే(ఆన్లైన్ చేయలేదు) నమోదు కాలేదని తెలియపరిచారు. ఆన్లైన్ చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ఆకుటుంబం దూరమవ్వనుంది. ప్రజాపాలన దరఖాస్తు రశీదు ఇచ్చి ఆన్లైన్ లో నమోదు చేయకపోవడం వల్ల ఒ కుటుంబ%శీ% ప్రభుత్వ పథకాలకు దూరమవుతుంది. రశీదు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమే అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మరలా ప్రభుత్వం నుండి కొత్తగా ప్రజాపాలన దరఖాస్తు చేసుకునే అవకాశం వచ్చేవరకు వేచి చూడాల్సిందేనని సంబంధిత అధికారులు బాధితునికి తెలియజేసినట్టు తెలియవస్తుంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బాధితుడు అధికారులను వేడుకుంటున్నాడు

# భద్రాద్రి వాసికి దక్కిన అరుదైన గౌరవం..

- ప్రముఖ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడగం శ్రీనివాస్ సతీమణికి ఆంగ్ల విభాగంలో డాక్టరేట్..
- కాకతీయ విశ్వవిద్యాలయం నుంచీ డాక్టరేట్ ప్రధానం చేసిన ఆచార్య నరసింహాచారి..
- డాక్టరేట్ పొందిన బుడగం మంజుల దేవికి అభినందనల వెల్లువ..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,** భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, టీపీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ సతీమణి బుడగం మంజులా దేవికి అరుదైన గౌరవం లభించింది..”సాహిత అకాడమీ అవార్డు విన్నింగ్ నోవెల్స్ ఎతిమెటిక్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ఇంగ్లీష్ నొవెల్స్” అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తిచేసి పరిశోధన తీతీస్ సమర్పించిన ఆంగ్ల విభాగ పరిశోధకురాలు బి మంజుల దేవికి కాకతీయ విశ్వ విద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి డాక్టోరేట్ ప్రధానం చేశారు. పరిశోధకురాలు డాక్టర్ బి మంజులా దేవి పరిశోధన ఆధారంగా లింగ అణచివేత, పేదరికం, సామాజిక స్థాయి పెరుగుదల కోసం పోరాటం, పాత విలువలతో కొత్త విలువల మధ్య మెలుకువ వంటి అంశాలు ప్రతి బంబించటమే కాక భారతీయ సాంస్కృతిక సంక్లిష్టత, చారిత్రక సంఘటనలు, వర్గ విభజన వంటి విభిన్న అంశాలను ఈ రచనలు ప్రతి పాదించాయని, శ్రీమతి మంజుల దేవి రచనలు సాంఘిక, రాజకీయ, ఆర్థిక చారిత్రక అంశాలను అధికంగా విశ్లేషించనున్నా యని సీనియర్ ఆచార్యులు కె.పురుషోత్తం ఈ సందర్భంగా కొనియాడారు.

పురస్కార గ్రహీత బుడగం మంజుల దేవి ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం పట్టనానికి చెందిన ప్రముఖులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడగం శ్రీనివాస్ సతీమణి గా అందరికి సుపరిచితురాలు.. యల్లప్పుడు రాజకీయాల్లో , వ్యాపారాల లో బిజీగా ఉండె భర్తకి మద్దతుగా- తోడుగా,కుటుంబ భాధ్యతలను సక్రమంగా నిర్వర్తించే గృహిణిగా వుంటూనే, భర్త సహకారంతో ఉద్యోగ భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తు ఇటువంటి అత్యున్నత పురస్కారాలు అందుకోవడం భద్రాద్రి వాసులకు గర్వకారణం అని పలువురు ప్రసంశల వర్షం కురిపిస్తున్నారు.. ధీనితో పాటు కుమారుడు మరియు కుమార్తేల ని ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దడం లో తనవంతు కృషి యనలేనిదని ,ధాని ఫలితంగానే కుమారుడు రోహిత్ ఆస్ట్రేలియాలో సిగ్నల్ ఇంజనీర్ గా రైల్వేస్ లో ఉద్యోగం,కుమార్తే రిషిత ఇటీవలె ఉస్మానియాలో ఎం బి బి ఎస్ పూర్తి చేయడము జరిగిందని పలువురు కొనియాడారు..

# రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు చేయాలి, రైతు కార్మిక సంఘాల డిమాండ్

- నవంబర్ 26 న జరుగుతున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను, కార్మికుల హక్కులను హరించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26న జరుగుతున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఇల్లందు సిపిఐ ఆఫీస్ లో అఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బంధం నాగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, దేవరకొండ శంకర్, ఎస్ఏ నబి, తుపాకుల నాగేశ్వరరావు, మోకాళ్ళ రమేష్, వారు మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పోరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కోని నష్టపోతున్నారని ఆరోపించారు.రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపార్సులు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం నిమ్మక నేరెత్తినట్లుగా వ్యవహారిస్తుందని ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వం 2024 ,2025 సంవత్సరానికి 5 .35 శాతం పెంచి వరి క్వింటాకు 2300 మద్దతు ధరలను నిర్ణయించిందని, రైతుల డిమాండ్ ప్రకారం పంటల పెట్టుబడి ఖర్చు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలను పెంచడం లేదని ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చేముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారం వచ్చిన తర్వాత రైతులందరికీ రుణమాఫీ చేయలేదని, రైతులందరికీ పూర్తిగా రుణమాఫీ చేయాలని, సీతారామ ప్రాజెక్ట్ పాత డిజైన్ ప్రకారం నిర్వహించి ఇల్లెందు నియోజకవర్గాన్నించాలన్నారు. సీసీఐ కేంద్రాలను మండలానికి ఒకటి ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వం పోడు సాగుదారు లందరికీ పట్టాలు ఇవ్వలేదని. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఘటిస్తూ నవంబర్ 26 న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఎస్ కే యం , కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయని, దేశ వ్యాప్త ఆందోళనలో రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వామ్యం కావాలని కోరారు . ఈ మావేశంలో, ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, ఆలేటి కిరణ్, కార్మిక సంఘాల నాయకులు, షేక్ యాకుబ్ షావలి, కే సారంగపాణి, కొండపల్లి శ్రీనివాస్, టియుసిఐ, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, తాళ్లూరి కృష్ణ, రావుల ఉపేందర్, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలి.

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అక్కడ పోలీస్ సిబ్బంది క్వార్టర్స్ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని,ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో న్యాయాధికారుల తో సమన్వయం పాటిస్తూ వాటిని పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పోలీస్ స్టేషన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని,గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని సూచించారు. కోడి పందాలు, జూదం అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బందిని వర్టికల్స్ వారీగా వారి పని సామర్థ్యాన్ని గురించి తెలుసుకున్నారు. ఎవరికి కేటాయించిన విధులను వారిని సక్రమంగా నిర్వర్తించాలని తెలియజేసారు. విధుల పరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ కరుణాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సైలు యాయాతి రాజు,శివరామకృష్ణ,దమ్మపేట ఎస్సై సై కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను తీవ్రతరం చేద్దాం




- కార్మిక సంఘటితశక్తితో ప్రతిఘటిద్దాం
- టి.టి.డబ్ల్యు.యూ మహాసభలో ఇప్టు నేతలు అరేళ్ళి క్రిష్ణ, కె విశ్వనాథ్

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 22,** తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ (టి.టి.డబ్ల్యు.యూ) (ఐ.ఎఫ్.టి.యూ అనుబంధం) రాష్ట్ర రెండవ మహాసభను ఈరోజు ఇల్లందు మండలం ముకుందాపురం గ్రామంలో నిర్వహించుకోవడం జరిగింది.మహాసభకు ముందుగా పెంకు పరిశ్రమ కార్మికులు గ్రామంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. టి.టి.డబ్ల్యు.యూ జెండా ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోత్ రాంసింగ్ ఎగురవేశారు. అనంతరం ప్రారంభమైన మహాసభలో అమరవీరులకు సంతాప సూచికగా ప్రధాన కార్యదర్శి ఎస్, కె మదార్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

అనంతరం జరిగిన సభలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యూ) లిజాతీయ అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ దేశంలో మూడోసారి బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలంతో అధికారంలోకి వచ్చిన మోడీ దేశంలోని ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు, కార్పొరేట్ పరం చేసే విధానాలను వేగవంతం చేశాడు. కార్పొరేటర్లకు అనుకూల చట్టాలను తయారు చేస్తూ ఆదాని అంబానీలను అపర కుబేరులుగా తయారు చేస్తూ వారి సేవలో మునిగితేలుతున్నాడు. మత, కుల వివక్షతో, సనాతన ధర్మం పేరుతో దాడులు జరుగుతున్నప్పటికీ ఇవి ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాడు. దేశంలో రోజురోజుకు అసంఘటిత రంగ కార్మికులు పెరిగిపోతున్నారు. విరి సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి. శ్రమ దోపిడి గురవుతున్న కార్మికులు కనీస వేతనాలు కూడా నేటికీ నోచుకోవడం లేదు. ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలో కనీస కార్మిక హక్కులను పాటించే పరిస్థితి లేదు. సంఘటిత కార్మికులు ఏన్నో ఏళ్లుగా ఐక్యంగా పోరాడి సాధించుకున్న హక్కులను అనేక సవరణల పేరుతో ఇప్పటికే కాల రాశారు. వీటికి మద్దతు అయినట్టుగా నూతన కార్మిక చట్టాల పేరుతో మోడీ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా సవరిస్తూ ఈ దేశ కార్మికులకు తీరని అన్యాయాన్ని చేసాడు. సంఘటిత, అసంఘటిత కార్మికులు ఐక్యంగా ఉద్యమిస్తూ మోడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటించాలని తెలిపారు టైల్స్ కార్మికులు పోరాటాలు చేస్తున్న సమయంలో కొందరు అవకాశవాదులు పోరాటాలను నిర్వీర్యం చేయాలని, అసలు యూనియన్ ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నం చేసారు. వారి యొక్క ఎత్తుగడలను టి.టి.డబ్ల్యు.యూ చిత్తు చేసి రెండవ మహాసభ జరుపుకొని టైల్స్ కార్మికుల హక్కుల సాధన కోసం రాజకీయంగా చైతన్య పరుస్తూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని తెలిపారు. ఈ మహాసభలో టి.టి.డబ్ల్యు.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్,కె మదార్ రాష్ట్ర నాయకులు బి లింగ్యా, దుర్గాప్రసాద్, మూతి రాంబాబు, సనప రాంబాబు, పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ ప్రసంగించారు నాయకులు సారయ్య, రంగాబాబు, సత్తిబాబు, శ్రీరాములు, స్వరూప, బుగ్గ రవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22 :** టేకులపల్లి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయ ము నందు జరిగిన సమావేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుంచి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్ల తో వ్యవసాయ పరిశోధనాల కుదుర్చుకుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని. అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు దేశంలో సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగా కార్మికులు లేబర్ కోడ్ లతో బానిసత్వం లోకి నెట్టబడ్డారని తెలిపారు. ఈ నాలుగు లేబర్ లను రద్దు చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణను నిలిపివేయాలని. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుకు పెంచాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ లా వలన కనీస వేతనం. ఉద్యోగ భద్రత సామాజిక భద్రత. 8 గంటల పని దినం హక్కులు వంటి హామీలు రద్దు చేయాలన్నారు. ఈ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని. కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. సమస్యల సాధనకు ఈనెల 26 వ తేదీన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ ఉక్ల నాయక్. రైతు సంఘం జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ నాయక్. మాస్ లైన్ ప్రజా పొంద మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కందుదుల వీరన్న. ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు గుగు లోత్ రామ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఖచ్చితంగా పనిచేయాలి

- కార్పొరేట్ విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్
- పార్టీ జెండా ఆవిష్కరించిన ఎంబి నర్సారెడ్డి
- సిపిఎం మండల 9వ మహాసభ




**సికె న్యూస్ బూర్గంపాడు,** ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. బూర్గంపాడు మండలం సారపాకలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం 9వ మండల మహాసభ జరిగింది. తొలు త పార్టీ కార్యాలయం నుంచి ఐటిసి ఈస్ట్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణ ప్రధాన కూడల్లో ఉన్న సిపిఎం పార్టీ జెండాను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా సిపిఎం అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మహా సభకు సిపిఎం 9వ మహాసభకు సిపిఎం నాయకులు రామనాథం, సరోజినీలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిం దని ఆయన అన్నారు. ప్రధానంగా ఆరు గ్యారం టీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన ఆరోపించారు. ఈ ఆరు గ్యా రంటీలను తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభు త్వం కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాం డ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలం బిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై భవిష్యత్తులో సిపిఎం చేపట్టబోయే ఆందో ళన, ఉద్యమ కార్యక్రమాలలో ప్రజలు,సిపిఎం శ్రేణు లు భాగస్వామ్యం కావాలని ఆయన పేర్కొ న్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. కార్పొ రేటు విధానాలకు మోడీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, పేద ప్రజలను బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆయన ఆరోపించారు. ప్రజా వ్యతి రేక విధానాలను అవలంబిస్తున్న ఈ పాలక ప్రభుత్వాలపై సిపిఎం చేపట్టబోయే అనేక ఉద్యమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటే శ్వర్లు, పార్టీ నాయకులు అజయ్ కుమార్, బయ్యా రాము, రాయల పాపినేని సరోజన కనుక వెంకటేశ్వర్లు ఎస్.కె ఆబిదా గుంటక కృష్ణ వెపాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం గుగులోత్ సురేంధర్

సేవాలాల్ సేన నాయకులుగుగులోత్ సురేంధర్ సన్మానం

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 22:**ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో పుట్టిన మట్టిలోని మాణిక్యం, గిరిజన ఆణిముత్యం, నిరుపేద విద్యార్థి గుగులోత్ సక్రాం- సేవీరి దంపతుల చిన్న కుమారుడు గుగులోత్ సురేంధర్ జూనియర్ లెక్చరర్ ప్రభుత్వ ఉద్యోగం కైవసం చేసుకున్న అతను నిరుపేద గిరిజన బిడ్డలకు ఆదర్శంగా నిలిచారు. టిఎస్ పిఎస్ సి ఇటీవల ప్రకటించిన జూనియర్ లెక్చర్ ఫలితాల్లో గణిత శాస్త్రం విభాగంలో ఉద్యోగ సాధించారు. శుక్రవారం ఉదయం టేకులపల్లి లోని గురువు అయినా టిఎస్టిటిఎఫ్ వ్యవస్థ అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ స్వగృహంలో కలిశారు. అనంతరం శాల్వతో సన్మానించి స్వీట్స్ తినిపించారు. ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ విద్యా పేదరికాన్ని జయించి,ఉన్నత స్థాయికి ఎదగడానికి గొప్ప ఆయుధమని అన్నారు. కృషి,పట్టుదల,క్రమశిక్షణ,నిబద్ధత ఉంటే పేదరికాన్ని జయయించవచ్చని నిరూపించిన సురేందర్ నాయక్ అని అన్నారు.సురేందర్ విజయం, కమ్యూనిటీకి,మొత్తం సమాజానికి ప్రేరణ అని,అందరికి ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి.

- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.
- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ను ఆపాలి.
- కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 22,**పాల్వంచలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వామపక్ష రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముత్యాల విశ్వనాథం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, ఇఫ్టు జిల్లా నాయకులు నిమ్మల రాంబాబులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు కాబోతున్నాయని, ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్ల తో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుందినీ, ప్రభుత్వ రంగంలో ఎఫ్సీఐ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డుల ను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి అమలు చేయటానికి పూనుకుందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని చెప్పారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దు పద్దు లేకుండా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్ లతో బానిసత్వం లోకి నెట్ట బడ్డారని చెప్పారు. ఆహారము, ఆరోగ్యము, విద్య, ఉపాధి వంటి ప్రధాన హక్కులను కేంద్ర ప్రభుత్వం తమ జాబితా నుంచే తొలగించిందని అన్నారు. 13 నెలల పాటు నిరంతరంగా సాగిన రైతాంగ ఉద్యమం ప్రభావం వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. ఈనెల 26న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, కొండబోయిన వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, మద్దుల వీరమోహనరావు, ఎస్ ఎ రెహమాన్, వేములపల్లి శేఖర్, భూక్యా విజయ్, కొంగర అప్పారావు, ఎస్ కే ఖాజా, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకుల డిమాండ్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 22,**టేకులపల్లి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయము నందు జరిగిన సమావేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుంచి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్ల తో వ్యవసాయ పరిశోధనాల కుదుర్చుకుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని. అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు దేశంలో సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగా కార్మికులు లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని తెలిపారు. ఈ నాలుగు లేబర్ లను రద్దు చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణను నిలిపివేయాలని. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుకు పెంచాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ లా వలన కనీస వేతనం. ఉద్యోగ భద్రత సామాజిక భద్రత. 8 గంటల పని దినం హక్కులు వంటి హామీలు రద్దు చేయాలన్నారు. ఈ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని. కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. సమస్యల సాధనకు ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ ఉక్ల నాయక్. రైతు సంఘం జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ నాయక్. మాస్ లైన్ ప్రజా పాంద మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మచారి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కందుదుల వీరన్న. ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు గుగు లోత్ రామ్ చంద్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** 22 నంబర్ 2024, ఎన్.సి.సి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఖమ్మం పట్టణంలోని స్థానిక %చీజజ% 11 తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో ఈరోజు %చీజజ% డే పురస్కరించుకొని రక్తదాన పై అవగాహన ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. ఆ తర్వాత పట్టణంలోని ఎస్ ర్ మరియు బి జిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమము స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు మరియు డిఎంహెచ్ఓ వారి సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎండి జకీరుల్లా మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ఆరోగ్యవంతులైన స్త్రీ పురుషులు ఎవరైనా రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. %చీజజ% 11 తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్ కె భద్ర స్వయంగా రక్తదానము చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేస్తూ ఇంకొకరి ప్రాణాన్ని కాపాడాలని పేర్కొన్నారు అదేవిదంగా %చీజజ% క్యాండిడేట్స్ ఎప్పుడు సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ కళాశాలల %చీజజ% క్యాడేట్స్ అధ్యాపకులు, విద్యార్థులు %చీజజ% ఆఫీసర్స్ మొత్తము 60 మంది రక్తదానం చేయడం జరిగింది అని కళాశాల %చీజజ% ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ కే. ఓంకార్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్సిసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్, జె సి ఓ రాజారాం మరియు కళాశాల అధ్యాపకులు డాక్టర్ బానోతు రెడ్డి, కె ఎల్ ఎన్ శాస్త్రి, డాక్టర్ రమా సత్యవతి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ కవిత, ఇంద్రాణి, శ్రీనివాస్,,డా సునీత డా పూర్ణ చందర్, డా సీతారామారావు మొదలగు వారు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలుపెంచాలి

- సింగరేణిలో పెనాల్టీలు రద్దు చేయాలి
- సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి
- కార్మిక సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా ఈనెల 24 నుంచి డిసెంబర్ 10 వరకు జరుగు ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయండి




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 22,** సింగరేణి ప్రభుత్వ రంగ పరిశ్రమలో పనిచేస్తున్న 30 వేలమంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పని కనీస సౌకర్యాలు కల్పించకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు.ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టీయుసిఐ (అనుబంధం) రాష్ట్ర కమిటీ సమావేశం కొత్తగూడెం టియుసిఐ ఆఫీసులో జరిగింది.ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు షేక్ యాకుబ్ షావలి తోకల రమేష్, పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో వేలకోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయన్నారు. ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంపుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు హామీ ఇచ్చి సంవత్సరం కావస్తుందన్నారు. కానీ కార్మికుల జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఈకార్మికుల జీతాలు పెంచితే గవర్నమెంట్ బడ్జెట్ సపోర్ట్ అవసరం లేదన్నారు. కేవలం మాట సహాయమే అని గుర్తుచేశారు.

సమానపనికి సమాన వేతనం, లేదా హెచ్పిసి, వేతనం 22 జీవో కి గెజిట్ ఏదో ఒకటి అమలు చేయాలన్నారు.సింగరేణిలో డ్యూటీకి రాకపోతే అప్ సెంట్ గా పరిగణించాలి కానీ పెనాల్టీలు వేసి ముక్కు పిండి కార్మికుల జీతాల నుండి కట్ చేస్తున్నారని ఇదిదుర్మార్గపు చర్యఅన్నారు. వెంటనే పెనాల్టీలను రద్దు చేయాలన్నారు. బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు, సీఎంపిఎఫ్ వైద్యం తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలన్నారు. లాభాల్లో వాటా 5 వేలరూపాయలు

సోలార్ కార్మికులకుఅందని ద్రాక్ష అయిందన్నారు.

ఇంకా సులబ్,నర్సరీ తదితర కొన్ని డిపార్టు మెంటులలో కార్మికులకు ఇవ్వలేదన్నారు.వెంటనే కార్మికులకు

లాభాల వాట చెల్లించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సింగరేణిలో డిపార్ట్మెంట్ స్థాయి అధికారులకు, ఈనెల 24 నుండి 30 తారీఖు వరకు వినతి పత్రాలు ఇవ్వాలని,డిసెంబర్ 1 వ తారీకు నుండి, 5 తారీకు వరకు కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని, ఐదు నుండి 10 వరకు జిఎం పిఓ కార్యాలయం ముందు ధర్నాలు జరిపి వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చామన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని కోరారు. లిఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి, సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్, కోశాధికారి సివై పుల్లయ్య, చంద్రశేఖర్, జాన్, రాజశేఖర్, సంజీవరెడ్డి, రఘు వెంకట బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దుచేయాలి, రైతు కార్మిక సంఘాల డిమాండ్

- నవంబర్ 26న జరుగుతున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి.




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 22,**కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను, కార్మికుల హక్కులను హరించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26న జరుగుతున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఈరోజు ఇల్లందు సిపిఐ ఆఫీస్ లో అఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బంధం నాగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, దేవరకొండ శంకర్, ఎస్ఏ నబి, తుపాకుల నాగేశ్వరరావు, మోకాళ్ళ రమేష్, వారు మాట్లాడుతూ

కేంద్ర పాలకుల కార్పోరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కోని నష్టపోతున్నారని ఆరోపించారు.రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపార్సులు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం నిమ్మక నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సీసీఐ కేంద్రాలను మండలానికి ఒకటి ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వం పోడు సాగుదారు లందరికీ పట్టాలు ఇవ్వలేదని. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నవంబర్ 26 న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఎస్ కే యం , కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, దేశ వ్యాప్త ఆందోళనలో రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వామ్యం కావాలని కోరారు . ఈ మావేశంలో, ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, ఆలేటి కిరణ్, కార్మిక సంఘాల నాయకులు, షేక్ యాకుబ్ షావలి,కే సారంగపాణి, కొండపల్లి శ్రీనివాస్, టియుసిఐ, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, తాళ్లూరి కృష్ణ, రావుల ఉపేందర్, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు

180

## వాతావరణ మార్పు నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి .....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం,నవంబర్ -22:** వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు అందించారా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతం, డార్మెంటరీ తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా, ఇందిర, మహేష్, సిబ్బంది హసన్, పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.



## నిరుద్యోగుల పక్షాన తెలంగాణ రక్షణ సమితి పోరాడుతుంది

**రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



**సి కె న్యూస్ ప్రతినిధి :**తెలంగాణలో 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, వారికి సరైనటువంటి ఉద్యోగ అవకాశాలు లభ్యం కావడం లేదని టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆవేదన చెందారు

పేద తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్లకు పంపించి లక్షల రూపాయలు ఖర్చుపెట్టినప్పటికీ సరైనటువంటి నోటిఫికేషన్లు లేకపోవడం, నోటిఫికేషన్లు పడిన అవి కోర్టులకు పోవడం, పేపర్ లీకేజీ వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోయారు

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు. నిరుద్యోగులకు ప్రభుత్వ కోచింగ్ సెంటర్లు లేవు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు లేవు. ప్రైవేటు సంస్థలు కూడా మొండి చేయి చూపిస్తున్నాయి. ప్రభుత్వమే వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వ రంగము ఎన్ని ఉద్యోగ అవకాశాలను కల్పించగలుగుతుంది, ప్రవేట్ రంగము ఎన్ని ఉద్యోగ అవకాశాలను కల్పించగలుగుతుంది అనేది చూసి ఒక అంచనా వేసి దాని ప్రకారం వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి. మిగతా నిరుద్యోగులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పించి, మిగతా వారికి నిరుద్యోగ భృతి కల్పిస్తే నిరుద్యోగం అనేది పూర్తిస్థాయిలో రూపుమాపవచ్చు అని తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు

## టీఆర్ఆర్ ఆస్పత్రి సందర్శించిన బీఆర్ఎస్ మాజీ మంత్రులు,ఎంపీ



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర (%వీూ%)తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో ఇటీవల ప్రారంభమైన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిని నెలకొల్పిన డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్, తోట రమేష్,వారి తల్లిదండ్రులు రామారావు,గోవిందమ్మలకు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ లక్ష్మణ్ కుమార్ అతిథులు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ హాస్పిటల్ దినదినం అభివృద్ధి చెంది ఉచిత పేద ప్రజలకు సేవలు చేసి ఖమ్మంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఈ సందర్భంగా వారు మనసారా డాక్టర్ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తోట రమేష్ కుమార్ వంగాల వెంకట్ మాజీ కౌన్సిలర్ చేతి కృష్ణ కృష్ణా నాయక్ బాబా అమాలి మేస్త్రిరి %ఎ%. రమేష్ హాస్పటల్ సిబ్బంది రవీందర్ గుత్తి నవీన్ నల్ల మోతు కోటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# 24వ తేదీనపెదలంకలోవెలమ సంఘ వన సమారాధన



**కైకలూరు, సికే న్యూస్ ప్రతినిధి:** వెలమ సంఘ వన సమారాధన ఈనెల 24వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు వెలమ వన సమారాధన కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం పెదలంక గ్రామంలో ఉప్పుటేరు తీరాన కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత నాగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వెలమ కార్తీక వన సమారాధన మహోత్సవం ప్రారంభమవుతుందన్నారు.
వెలమ సోదర, సోదరీమణులు కుటుంబ సభ్యులతో విచ్చేసి వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

# మాజీ ఎంపీ మాగంటి బాబును కలిసిన జోగి రాజు, మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ శ్రీనివాస్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి

కలిదిండి, నవంబర్ 22 ( గోదావరి విలేఖరి) మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు



(మాగంటి బాబు) ను కలిదిండి మండలం టిడిపి పార్టీ మండల కన్వీనర్ పోకల జోగిరాజు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని), సీతారామాంజనేయులు ఏలూరులో మాగంటిబాబును శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.


# పంట కాలువలకు కొత్త రూప

**మాజీ సర్పంచ్ వల్లూరు**



**నెల్లూరు, (బుచ్చిరెడ్డిపాళెం) సికే న్యూస్ ప్రతినిధి:** : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సాగునీటి కాలువల పూడికతీతపై తీసుకున్న చొరవ రైతుల పాలిట వరంగా మారిందని, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ నాగ మాంబాపురం మాజీ సర్పంచ్ వల్లూరు రాఘవరెడ్డి చెప్పారు.. నాగమాంబాపురంలో ఆయన కాలువతీత పనులను పరిశీలించారు. పదేళ్లుగా రేబాల– నాగమాంబాపురం కాలువ పూడికకు నోచుకోలేదన్నారు..తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రశాంతిరెడ్డి ప్రజల కష్టాలను వెంటనే తీర్చడంపై ఆయన ఆనంద వ్యక్త పరిచారు. కాలువలో ప్రక్షాన పనులు చేయడంతో కాలువ కొత్త రూపు సంతరించుకుందన్నారు. ఈ పరిశీలనలో వైసీపీ నాయకులు ఒంటేరు శ్రీహరి, శశిధర్ తదితరులు ఉన్నారు.

# ఉపాధిహామీ పథకంలో వైసీపీ 13వేలకోట్ల అక్రమాలు చేసింది - ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట: సికే న్యూస్ ప్రతినిధి:** ఉపాధిహామీ పథకం కేంద్రం ఇచ్చిన దాదాపు 13 వేల కోట్ల నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్ళించిందనీ మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శాసన సభ జీరో హవర్ లో మాట్లాడిన ప్రత్తిపాటి పుల్లారావు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధిహామీ పథకంలో జరిగిన అక్రమాలను సభ దృష్టికి తెచ్చారు. టీడీపీ హయంలో పనులు చేసినవారికి బిల్లులు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం కక్ష సాధించిందని అన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. విజిలెన్స్ ఎంక్వైరీ పేరుతో రకరకాల కొర్రీలు వేసి బిల్లులు చెల్లించకుండా వేధించారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో %చీ=జు+రా% కింద పనులు చేసి, బిల్లులు రాక, అప్పులపాలై, ఆర్థిక బాధలు భరించలేక , అనేకమంది ఆస్తులు అమ్ముకోగా, దాదాపు 50 మంది ఆత్మహత్య చేసుకున్నారని ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గారు పంచాయతీ శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత చొరవ తీసుకుని పెండింగ్ బిల్లులు ఇప్పటికే 331 కోట్లు చెల్లించారని, అంతేగాక 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయం అంటూ కొనియాడారు. గతంలో ఉపాధిహామీ పథకం పనుల జాబితాలో ఉన్న స్మశానవాటికల పనులను వైసీపీ హయాంలో తొలగించారని, వాటిని కూడా తిరిగి ఈ జాబితాలో చేర్చాలని ప్రత్తిపాటి పుల్లారావు ఈసందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గ్రామ పంచాయతీ విధులు పక్కాగా జరిగేలా చూడాలి.....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- నిబంధనల ప్రకారం నూతన భవన నిర్మాణాల అనుమతులు జారీ
- పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- 100 శాతం లక్ష్యాల మేరకు పన్ను వసూలు పూర్తి చేయాలి
- గ్రామ పంచాయతీల పని తీరుపై సమీక్షించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -22:** ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల విధులు పక్కాగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీల పనితీరుపై అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతిల పరిధిలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని, లే ఔట్ అనుమతుల జారీ వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు.
గ్రామ పంచాయతీలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో వ్యాపారస్థుల ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ జరిగేలా చూడాలని, గ్రామ పంచాయతీలలో ఉండే సెల్ టవర్ల నుంచి ఫీజు సకాలంలో వసూలు చేయాలని, నూతన సెల్ టవర్ ఏర్పాటు ప్రతిపాదనలు సకాలంలో డిస్పోస్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.
గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్య తీసుకోవాలని, మల్టీ పర్పస్ వర్కర్లకు వేతనాలు, సీసీ చార్జీలు, ట్రాక్టర్ లోన్ రీ పేమెంట్ అమౌంటు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను గ్రామసభల ద్వారా ఆమోదింపజేసుకొని వెంటనే గ్రౌండ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.
ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడిఓలు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి(డేర్) కళాశాలకు మంజూరైన నేషనల్ క్యాడెడ్ కార్ప్స (%చీజజ)

**సికే న్యూస్ ప్రతినిధి:** దరిపల్లి విద్యాసంస్థలలో భాగమైన దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ కళాశాల) సత్యనారాయణపురం ఖమ్మం కళాశాలకు నేషనల్ క్యాడెడ్ కార్ప్స (%చీజజ%) ఎన్సిసి ఖమ్మం విభాగం వారు మంజూరు చేయటం జరిగిందని దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈరోజు అనగా 22/11/2024 తారీఖున ఒక ప్రకటనలో తెలియజేసినారు.

దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ నందు చదువుతున్న పాలిటెక్నిక్ డిప్లమా మరియు బీటెక్ విద్యార్థిని విద్యార్థులకు ఎన్సిసి విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కళాశాల అధినేత దరిపల్లి కిరణ్ డాక్టర్ తెలిపారు.
ఎన్సిసి సెలక్షన్స్ లో భాగంగా ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల అటానమస్ ఖమ్మం నందు రేపు ఉదయం 9 గంటలకు సెలక్షన్స్ ఉన్నాయని తెలియజేసినారు. ఎన్సిసి లో ఎన్రోల్మెంట్ అయ్యి ట్రైనింగ్ క్యాంప్స్, పెరేడ్, గ్రౌండ్ మరియు తదితర తర్ఫీదులకు విద్యార్థులు ముందుండాలని కష్టపడి చేసే ప్రతి పని ఇష్టంతో చేస్తే మంచి ఎన్సిసి స్టూడెంట్ గా గుర్తింపు రావటమే కాకుండా ఒక సంవత్సర కాలంలో ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి క్లాస్ బి మరియు సి సర్టిఫికెట్లు ఎన్సిసి నుంచి జారీ చేస్తారని తెలిపారు.
దరిపల్లి కళాశాలకు ఎన్సిసి అవకాశం రావడం చాలా శుభ పరిణామం అని ఈ అవకాశాన్ని కళాశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, అకడమిక్ ఇంచార్జ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ రమ్యశ్రీ, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, ఎంబీఏ ఫ్యాకల్టీ ప్రవీణ్, పుల్లయ్య, సంజన, నవీన్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన 'జాగృతి యాత్ర' బృందం





- **శ్రీసిటీ స్ఫూర్తిదాయకమంటూ ప్రశంస**

**సత్యవేడు,సికే న్యూస్ ప్రతినిధి:** జాగృతి యాత్రా బృందానికి చెందిన 530 మంది సభ్యులు గురువారం సాయంత్రం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలను తయారుచేసే లక్ష్యంతో ముంబై కి చెందిన జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశమంతా పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను (రోల్ మోడల్‌లు) కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తి నింపుతుంది. శ్రీసిటీని సందర్శించిన బృందంలో అమెరికా, యూరోప్ కు చెందిన 13 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు.
పర్యటనలో భాగంగా తాము రోల్ మోడల్ గా ఎంచుకున్న డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో పరస్పర చర్చా కార్యక్రమంలో జాగృతి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, శ్రీసిటీని ప్రపంచ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్న సమయంలో తాను ఎదుర్కొన్న సవాళు,, అనుభవాలను వివరించారు. శ్రీసిటీ ప్రత్యేకతల గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగాలన్న భారతదేశ ఆశయానికి ఊతమిస్తూ, భారీ ఉద్యోగాల కల్పనతో అత్యంత అనుకూల వ్యాపార నగరాల్లో ఒకటిగా రూపుదిద్దుకున్న శ్రీసిటీ, ప్రస్తుతం 30 దేశాలకు చెందిన 220 పైగా కంపెనీలకు నిలయంగా మారిందన్నారు. ప్రధాని 'వికసిత భారత్' దార్శనికత మేరకు 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' చొరవకు ప్రతిబింబంగా ఇది నిలుస్తుందన్నారు. 65 వేల మంది ఉద్యోగులు (వారిలో సగానికి పైగా మహిళలు), ట్రిపుల్ ఐటీ, క్రియా విశ్వవిద్యాలయం వంటి సంస్థలతో, పరిశ్రమకు విద్యను అనుసంధానం చేసి సరికొత్త పారిశ్రామిక నగరానికి చిహ్నంగా మారిందన్నారు. ఇక్కడి అత్యాధునిక మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక వసతులు, నైపుణ్యాభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు శ్రీసిటీని, స్థిరమైన వృద్ధి, సామాజిక ఆర్థిక పురోగతికి ఒక నమూనాగా మార్చిందని పేర్కొన్నారు.
ఏసీల తయారీకి సంబంధించి శ్రీసిటీ ప్రత్యేకతను ప్రస్తావిస్తూ, ప్రముఖ ఏసీ తయారీ పరిశ్రమలు, అనుబంధ సంస్థల ఏర్పాటుతో దేశంలోని సగానికిపైగా ఎయిర్ కండిషనర్‌ల ఉత్పత్తికి మరియు దేశంలోని 80 శాతం ఏసీ ఎగుమతులకు శ్రీసిటీ సామర్థ్యం కలిగివుందన్నారు. జాగృతి యాత్ర వరుసగా ఏడవ సారి సందర్శనకు రావడం తాము అత్యంత గౌరవప్రదంగా భావిస్తున్నామన్న ఆయన, ఈ యాత్ర వారి జీవితాల్లో ఆశించిన మార్పును తీసుకువస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆశించిన మంచి భవిష్యత్తు పొందాలంటూ యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.
పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలను వీక్షించడంతో పాటు డైకిన్, హావెల్స్, ఈ-ప్యాక్, బాల్ కార్పొరేషన్, థెర్మాక్స్, మెక్ విన్, జడ్ టి టి, ఎంఎండి, ఏఎల్ఎఫ్ ఇండియా, బెర్జిన్ పైప్స్, ఆర్ ఎస్ బి ట్రాన్స్మిషన్స్, బ్రేక్స్ ఇండియా పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, స్థిరమైన పర్యావరణ వ్యవస్థ, ఉపాధి, ఉత్పత్తి సామర్థ్యం బాగుందన్నారు
తమ బృందానికి సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశుతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెట్టుబడి మరియు ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు అపార అవకాశాలు కలిగి వున్న సంపూర్ణ వ్యాపార నగరానికి శ్రీసిటీ ఒక చక్కటి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. 2016లో వచ్చిన తొలి బృందం మొదలు, నేడు సందర్శనకు వచ్చిన సభ్యులందరిలో శ్రీసిటీ చెరగని ముద్ర వేసిందని వ్యాఖ్యానించారు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%రా×ణదీ×%) సహకారంతో మొదలైన జాగృతి యాత్ర, పారిశ్రామికవేత్తలను పెంపొందించే ఒక మార్గదర్శక ఉద్యమంగా మారింది. టైర్ 2, టైర్ 3 ప్రాంతాలకు చెందిన యువతను లక్ష్యంగా ఎంచుకుని, బలమైన వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థ నిర్మాణంలో భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లకు ఈ యాత్ర తగు పరిష్కారాలను అందిస్తోంది. 2008లో ప్రారంభమై, ఇప్పటివరకు 8,000 మంది యువ భారతీయులను ఇది ప్రభావితం చేసింది.

# చీరలో సన్నజాజి గుబులు రేపే అందం



మోడ్రన్ డే లుక్ లేదా చీరకట్టులో సన్నజాజి సోయగం వాణీ కపూర్ గుబులు రేపే అందాలతో విరుచుకుపడుతుంది. యష్ రాజ్ బ్యానర్ నిర్మించిన వార్ చిత్రంలో హృతిక్ సరసన నటించిన ఈ బ్యూటీ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు సంతకాలు చేసింది. కొన్ని విదేశీ కంపెనీలు, పలు కార్పొరేట్ బ్రాండ్లతో కోట్లాది రూపాయల విలువ చేసే బిగ్ డీల్స్ ని కుదుర్చుకుంది. దాదాపు పదేళ్ల కెరీర్ రన్ సాగించిన తర్వాత వాణీకి ఈ స్థాయి దక్కింది. %ూశ్రీంశీ =ఝుౕ% - వేణు మాధవ్ వారసులు ఇండస్ట్రీకి వస్తారా? ఇటీవల వాణీ వరుస చిత్రాల్లో నటిస్తూ ట్రెండ్ సెట్టర్ గా నిలుస్తోంది. మరోవైపు తనదైన ఫ్యాషన్ సెన్స్ తోను యువతరంలో హాట్ టాపిక్ గా మారుతోంది. ముఖ్యంగా వాణీ ట్రెండీ శారీ లుక్ ఒకటి అంతర్జాలంలో జోరుగా వైరల్ అవుతోంది. జెరీ అంచు ఎల్లో శారీలో వాణి ఎంతో సొగసుగా కనిపించింది. సుమారు ఐదున్నర అడుగుల ఎత్తు ఉండే వాణీ చీరలో ఎంతో అందంగా కనిపిస్తోంది. బెబో కరీనా కంటే రీసెంట్ టైమ్స్ లో బెస్ట్ జీరో సైజ్ బ్యూటీగా వెలిగిపోతోంది. వాణీ అలా కొంగును సరి చేసుకుంటూ అందమైన స్మైలిస్తూ కనిపించింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ప్రస్తుతం మార్వల్ సినిమాటిక్స్ యూనివర్స్ లో నటించిన ఫవాద్ ఖాన్ తో కలిసి ఓ చిత్రంలో నటించేందుకు వాణీ సిద్ధంగా ఉందని కథనాలొచ్చాయి. అలాగే పాపులర్ పిజ్జా బ్రాండ్ ని ప్రమోట్ చేస్తూ అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తోంది.



## నలుపు రంగులో అనన్య కొత్త లుక్




## ఇషా అద్భుతమైన రెడ్

# రాశీ వన్స్ మోర్.. స్టన్నింగ్ పిక్స్ చూశారా?

ఢిల్లీ బ్యూటీ రాశీ ఖన్నా.. యూత్ లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. మద్రాస్ కేఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అమ్మడు.. మనం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో హీరోయిన్ గా మారింది. ఆ సినిమాలో తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుసగా తెలుగు చిత్రాల్లో యాక్ట్ చేసింది. మధ్యలో విలన్ మూవీతో మలయాళం సినీ ఇండస్ట్రీలో తన లక్ ను టెస్ట్ చేసుకుంది.

ఇమైక్కా నొడిగల్ సినిమాతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశీ ఖన్నా.. ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ లో కూడా అడుగుపెట్టి తన సత్తా చాటింది. అలా కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ లో నటిస్తోంది అమ్మడు. ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 2024లో ఇప్పటికే యోధ, అరణ్మనై 4 సినిమాలతో పలకరించింది. త్వరలో గోద్రా రైలు దహన కాండ ఆధారంగా రూపొందుతోన్న ది సబర్మతీ రిపోర్ట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది రాశీ ఖన్నా. %ూశ్రీంశీ =ఝుౕ% - మహేష్ కొత్త లుక్.. ఈ హాలీవుడ్ స్టార్ స్ఫూర్తి? నవంబర్ 15న విడుదల కానున్న ఆ మూవీలో కీలక పాత్ర పోషిస్తోంది అమ్మడు. తెలుగులో చివరగా పక్కా కమర్షియల్ సినిమాతో సందడి చేసింది. ఆ తర్వాత ఇప్పటి వరకు కనిపించలేదు. ఇప్పుడు తెలుసు కదా మూవీ చేస్తోంది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న



ఆ సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. రాశీ ఖన్నా సెకండ్ హీరోయిన్ గా మెరవనుంది. లాంగ్ బ్యాక్ తర్వాత టాలీవుడ్ లో సందడి చేయనుంది అమ్మడు. %ూశ్రీంశీ =ఝుౕ% - అతడిపై దాడి ఆరోపణలు నిరాధారం.. ఖండించిన నటి అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో మైమరపిస్తుంటోంది రాశీ ఖన్నా. క్లీవేజ్, థైస్ షోతో నెట్టింట ఎప్పటికప్పుడు హీట్ పుట్టించే పిక్స్ షేర్ చేస్తుంటోంది. గ్లామర్ డోస్ బాగా పెంచేసి.. రకరకాల ఫోటో షూట్స్ పోస్ట్ చేస్తూ కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తుంటోంది. తన అందచందాలతో నెట్టింట భారీ ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. తన గ్లామరస్ పిక్స్ తో ఆకట్టుకుంటూ.. కుర్రాళ్ల మతులు పోగుడుతుంటోంది రాశీ ఖన్నా. %ూశ్రీంశీ =ఝుౕ% - పొట్టి వైట్ సూట్ లో రష్మిక స్టన్నింగ్! తాజాగా క్రేజీ పిక్స్ షేర్ చేసింది. ఫ్లోరల్ డ్రెస్ వేసుకున్న బ్యూటీ.. టీ తాగుతూ నేచర్ ను ఎంజాయ్ చేస్తున్న ఫోటో పోస్ట్ చేసింది. మరోసారి థైస్ షోతో సెగలు రేపింది. వేరే లెవల్ లో అందాలు ఆరబోసింది. నవ్వుతోనే మాయ చేసింది. ప్రస్తుతం ఆమె కొత్త పిక్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నారు. మేడమ్ సార్ మేడమ్ అంతే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. లవ్ సింబల్స్ తో కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు.